ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-1-2025 సోమవారం సంపుటి: 30 సంచిక: 339 పేజీలు: 8+16 వెల: 6.50



పాఠశాలలకు 11 నుంచి సంక్రాంతి సెలవులు 2లో

కూలిన హెలికాప్టర్.. ముగ్గురు సిబ్బంది మృతి 5లో




ఆదివారం ఢిల్లీ-మీరట్ నమోభారత్ కారిడార్‌ను ప్రారంభించిన అనంతరం రైల్లో ప్రయాణించి విద్యార్థులతో కబుర్లాడిన ప్రధాని మోడీ

## 'ఆప్' హయాంలో అన్నీ ఆపదలే

### కేజ్రివాల్ లక్ష్యంగా ప్రధాని మోడీ విమర్శలు


5లో

# మార్చి 31లోగా గ్రూప్-1 పోస్టుల భర్తీ

## కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం

### ఒక్క యేడాదిలోనే 55,143 ఉద్యోగాలు

### 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'లో చెక్కులు పంపిణీ చేసిన సిఎం రేవంత్



ఆదివారం హైదరాబాద్‌లో సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేస్తున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి5:** దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటి ఏడాదిలోనే 55,143 ఉద్యోగాలు ఇచ్చామని, ఇది దేశంలోనే ఒక రికార్డు అని, తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఎపి సహా తెలంగాణ ఏర్పడిన 14 ఏళ్లుగా గ్రూప్1 పరీక్ష నిర్వహించలేదని ఆయన గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉన్న అడ్డంకులను, కుట్రలను ఛేదించి 563 గ్రూప్1 ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించామని, మార్చి 31లోగా 563 గ్రూప్-1 ఉద్యోగాల నియామకాలను పూర్తి చేయబోతున్నామని తెలిపారు. ఆదివారం ప్రజా భవన్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఎంరేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసమే తెలంగాణ సాధించుకున్నా మని, గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేక పోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారని పేర్కొన్నారు. అలాంటిపరిస్థితుల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పారు.

సివిల్స్‌లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలని మా ఉద్దేశమని పేర్కొన్నారు. బీహార్ నుంచి అత్యధికంగా సివిల్స్‌లో రాణిస్తున్నారని, అలాంటి ప్రత్యేక శ్రద్ధ మన రాష్ట్రంలో కూడా ఉండాలని స్పష్టం చేశారు. సివిల్స్ రాణించేందుకు ఆర్థికంగా సహకారం అందించాలని రాజీవ్ సివిల్స్ అభయహస్తంద్వారా రూ.లక్ష సాయం అందిస్తున్నా మన్నారు. ఇది ఆర్థిక సాయం కాదు.. ప్రభుత్వం వారికి అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలని చెప్పారు. సాధించాలన్న పట్టుదల ఉంటేనే విజయం వరిస్తుందని, ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతీ ఒక్కరూ సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక కావాలని ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. రేపటి

>>2

# పెట్టుబడులు పెట్టండి

### రాష్ట్రాభివృద్ధికోసం ప్రపంచంలోని తెలుగువారు ముందుకు రావాలని కోరిన సిఎం రేవంత్

### జాతీయ రాజకీయాలలో తెలుగువారి పాత్ర పెరగాలి

### ప్రపంచ తెలుగు సమాఖ్య ముగింపు సభలో సిఎం



ఆదివారం ప్రపంచ తెలుగు సమాఖ్య ముగింపుసభలో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి5:** దేశంలోనే హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు అని,దేశ రాజకీయాల్లో ఎంతోమంది తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ హెచ్ఐసిసి వేదికగా 3 రోజుల పాటు జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12 వ మహాసభ ఆదివారం ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు,ఎన్టీఆర్ ఆనాడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర వహించారని, ఆ తర్వాత వెంకటస్వామి, జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపించారని పేర్కొన్నారు.

రెండు, మూడు తరాలకు మధ్య చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్ ప్రభావం చూపించినా... ప్రస్తుతం దేశ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లిందని పేర్కొన్నారు. సిజెఐగా జస్టిస్ ఎన్‌వి రమణ, ఉపరాష్ట్రపతిగా ఎం.వెంకయ్యనాయుడు, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా జైపాల్‌రెడ్డి రాణించిన సందర్భాల నుంచి చట్టసభల్లో ఎవరైనా తెలుగు వారు మాట్లాడుతారా చూద్దామని ఎదురుచూసే పరిస్థితి నెలకొందన్నారు. విదేశాలకు వెళ్లిన తెలుగు వారంతా ఒకే వేదిక మీదకు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. విదేశాలకు వెళ్లిన వారికి తెలుగుతో అనుబంధం తగ్గిపోతందని, నాలెడ్జ్ కోసం ఏ భాష నేర్చుకున్నా తెలుగును తక్కువ చేయొద్దని సూచించారు. హైదరాబాద్‌లో అద్భుతమైన అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయని, నగరాభివృద్ధికి పాటుపడేందుకు తెలుగు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. నేను విదేశాలకు, దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లిన సందర్భంలో ఎంతోమంది తెలుగువారు నన్ను కలిశారని చెప్పారు. వివిధ దేశాల్లో స్థిరపడిన తెలుగు వారు మనరాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి, తెలంగాణ అభివృద్ధికి సహకరించండి అని పిలుపునిచ్చారు. తెలంగాణ రైజింగ్ నినాదంతో 2050 అభివృద్ధి ప్రణాళికలతో మేం

>>2



## రైతులకు మద్దతుగా నేడు బిఆర్ఎస్ నిరసనలు

### కార్యకర్తలకు పిలుపునిచ్చిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి5:** రైతు భరోసా ఎందుకు ఇవ్వరో రేవంత్ రెడ్డి చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. రైతు భరోసాపై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో రైతులకు మద్దతుగా నిరసనలు తెలుపుతామని తెలిపారు హార్టికల్చర్ రైతులకు రైతు భరోసా ఇస్తారా ఇవ్వరా అనే దానిపై క్లారిటీ లేదనిఅన్నారు. ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గండం దాటేందుకు రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విమర్శించారు. రైతుబంధు పథకంఉండాలా వద్దా అనేది రైతులు నిర్ణయం తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డు

>>2


UDGAM
Unclaimed Deposits Gateway To Access InforMation



మీ బ్యాంక్‌లో 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నుండి క్లెయిమ్ చేయకుండా పడి ఉన్న మీ డబ్బుని మళ్ళీ ఉపయోగపరచుకోండి.

UDGAM లో దాన్ని కనుగొని బ్యాంక్ నుండి దాన్ని ఎలా పొందాలో తెలుసుకోండి.

- UDGAM పోర్టల్‌పై నమోదు చేసుకోండి.
- ఖాతాదారుని పేరు, బ్యాంక్(ల) పేరు మరియు జన్మదినం, ప్యాన్ కార్డ్ మొదలైనటువంటి వివరాలను ఉపయోగించి వెతకండి.

https://udgam.rbi.org.in పై మీ డబ్బుని క్లెయిమ్ చేసుకోండి

ఆర్‌బీఐ అంటుంది... విషయాలు తెలుసుకోండి, జాగరూకంగా ఉండండి!

UDGAM అనేది ఒక అన్వేషణ సౌకర్యం మాత్రమే. క్లెయిమ్ చేయబడని డిపాజిట్లను ఆయా బ్యాంక్(ల) నుండే క్లెయిమ్ చేసుకోవలసి ఉంటుంది.

UDGAM పోర్టల్‌పై బ్యాంక్‌ల జాబితా లభిస్తుంది.

మరిన్ని వివరాల కొరకు https://rbikehtahai.rbi.org.in/ud సందర్శించండి ఈ సందేశంపై అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకి వ్రాయండి

జనహితానికై జారీ చేయునది భారతీయ రిజర్వ్ బ్యాంక్ RESERVE BANK OF INDIA www.rbi.org.in


# మొదలైన రద్దీ రగడ

### సంక్రాంతి పండుగకు వెళ్లే ప్రయాణికులతో నిండుతున్న రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లు

### రిజర్వేషన్లన్నీ ఇప్పటికే ఫుల్

### అదనపు సర్వీసుల కోసం ఎదురు చూపులు



ఆదివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పండుగ రద్దీ దృశ్యం

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 5 ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లాలనుకునేవారికి ఈసారి కూడా తిప్పలు తప్పడంలేదు. పండుగ సందర్భంగా దక్షిణ మధ్యరైల్వే గాని, ఎపిఎస్ఆర్టీసీ, తెలంగాణ ఆర్టీసీవారు ప్రయాణికుల రద్దీకి తగ్గట్లు ప్రత్యేక బస్సులను, రైళ్లను ఏర్పాటు చేయడంలేదు. ఏపీకి వెళ్లాలనుకునే వారికి ఆన్‌లైన్లో రైల్వే రిజర్వేషన్లు ఫుల్ అని చూపిస్తుంది. శబరియలై వెళ్లేవారికి అదనపు రైళ్లను ఏర్పాటు చేస్తున్న రైల్వే డిపార్ట్‌మెంట్ ఎపికి వెళ్లేవారి కోసం ప్రజలకు అనుగుణంగా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రతిసారి సొంతూళ్లకు వెళ్లాలంటే భారీ మొత్తంలో చెల్లించి ప్రైవేట్ బస్సులు, కార్లల్లో వెళ్లాల్సి వస్తుందని జనం గగ్గోలు పెడుతున్నారు. ప్రైవేట్ వాహనదారుల దోపిడికి గురవ్వక తప్పేటట్లు లేదంటున్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి 13 వరకు అయితే రైల్వే రిజర్వేషన్లు, ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో సైతం టికెట్లు

>>2

## కానిస్టేబుల్ ఆత్మహత్య



భానుశంకర్ (ఫైల్)

**హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే భానుశంకర్ (47) అనే కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట, మల్లికార్జున్‌నగర్‌లో నివాసముండే అతను పరిగి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించేవారు. ఆయన గత ఐదేళ్లుగా ఫిట్స్‌తో అనారోగ్యానికి గురయ్యాడు. ఆదివారం మధ్యాహ్నం అంబర్‌పేటలోని తన నివాసంలో కుటుంబ

>>2



రాంపవార్ (ఫైల్)

## టాపర్ విద్యార్థి హఠాత్తుగా ఆత్మహత్య

### యాజమాన్యమే కారణమని తల్లిదండ్రుల ఆరోపణ

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:** నాన్న... నేను కష్టపడి చదివి మంచి ర్యాకు సాధిస్తాను... మిమ్మల్ని బాగా చూసుకుంటాను... మన కష్టాలన్నీ తీరుతాయని ధైర్యం చెప్తూ చదువులో టాపర్‌గా ఉన్న విద్యార్థి ఎందుకో ఏమైందో కానీ... ఉరికి వేళాడుతూ విగత జీవిగా కనిపించడంతో ఆ ప్రాంతమంతా నిస్తేజమైంది... రాత్రి వరకు తమతో మాట్లాడి.. ఉదయం కాలేజీలో టెస్టు ఉంది..చదువుకుంటానని రాత్రి ఒంటి గంట వరకు చదువుకుంటానని చెప్పాడు.. రాత్రి అందరూ గాఢనిద్రలో ఉన్నారు... కానీ తెల్లవారు జామున లేచే సరికి ఉరికి వేలాడుతూ విగత జీవిగా కనిపించడంతో ఆ తల్లిదండ్రులు నిర్ఘాంతపోయారు. అయ్యో బిడ్డా... నికేమైందిరా.. కొడకా... అంటూ గుండెలవిసేలా రోధించారు. ఆ ఏరియా అంతా కన్నీటి పర్యంతమైంది... ఇది ముమ్మాటికి కాలేజీ యాజమాన్యం కారణంగానే జరిగిందని. తన కుమారుడిని నలంద కాలేజీ యాజమాన్యం ఒత్తిడి చేయడం వల్లనే మానసికంగా కుమిలిపోయి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... చుంచుపల్లి మండలం

>>2

